ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ 06.10.2024 సమయం: 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. మాల్దీవుల అధ్యక్షుడు మొహమ్మద్ ముయిజ్జు ఈరోజు నుంచి ఐదు రోజులపాటు భారతదేశం లో పర్యటిస్తారు.

2. సికింద్రాబాద్ నుంచి గోవాకు కొత్త రైలును కేంద్ర మంత్రి జి కిషన్ రెడ్డి కొద్దిసేపటి క్రితం జెండా ఊపి ప్రారంభించారు.

3. లెబనాన్ రాజధాని బీరూట్ దక్షిణ శివారు ప్రాంతాలపై గత రాత్రి ఇజ్రాయెల్ యుద్ధ విమానాలు వరుస వైమానిక దాడులను ప్రారంభించాయి.

4. మూడు మ్యాచ్‌ల టీ20 క్రికెట్ సిరీస్‌లో భాగంగా ఈరోజు గ్వాలియర్‌లో జరిగే తొలి మ్యాచులో భారత జట్టు బంగ్లాదేశ్‌తో పోటీపడుతుంది.

**REV. MALDIVES PRESIDENT**

మాల్దీవుల అధ్యక్షుడు మొహమ్మద్ ముయిజ్జు ఈరోజు నుంచి ఐదు రోజులపాటు భారతదేశం లో పర్యటిస్తారు. ఈ పర్యటన నిమిత్తం ఆయన ఈరోజు న్యూఢిల్లీ చేరుకుంటారు. ఈ పర్యటనలో భాగంగా ముయిజ్జు.. రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో సమావేశం అవుతారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీతో కూడా సమావేశమై.. ద్వైపాక్షిక, ప్రాంతీయ, అంతర్జాతీయ పరస్పర ప్రయోజనాలపై చర్చిస్తారు. అనంతరం ముయిజ్జు బెంగళూరు , ముంబైలను కూడా సందర్శిస్తారు. ఆ నగరాల్లో జరిగే పలు కార్యక్రమాలకు హాజరవుతారు.

NSD

GOA TRAIN:

సికింద్రాబాద్ నుంచి గోవాకు కొత్త రైలును కేంద్ర మంత్రి జి కిషన్ రెడ్డి కొద్దిసేపటి క్రితం జెండా ఊపి ప్రారంభించారు. గోవా లోని వాస్కోడిగామా - సికింద్రాబాద్ ల మధ్య ఈరైలు నడుస్తుంది. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ లో కొత్త రైలును ఆయన ప్రారంభించారు. వారానికి రెండుసార్లు ఈ రైలు ప్రయాణిస్తుంది. సికింద్రాబాద్ నుంచి బుధ, శుక్ర వారాల్లో ఉదయం 9 గంటలకు ఈ కొత్త రైలు ప్రారంభమవుతుంది. కాచిగూడ, షాద్ నగర్, జడ్చర్ల, మహబూబ్ నగర్ స్టేషన్లలో ఈ రైలు ఆగుతుంది. ఈ రైలు వల్ల తెలంగాణ నుంచి గోవాకు ప్రయాణ సౌలభ్యం ఏర్పడుతుంది.

**J&K – COUNTING**

జమ్మూ కాశ్మీర్‌లో అసెంబ్లీ ఎన్నికల ఓట్ల లెక్కింపు ఎల్లుండి జరుగుతుంది. ఈ నేపథ్యంలో కేంద్ర పాలిత ప్రాంతం అంతటా అన్ని కౌంటింగ్ కేంద్రాల వద్ద పటిష్టమైన మూడంచెల భద్రతా వ్యవస్థను ఏర్పాటు చేశారు. 8వ తేదీన జరిగే ఓట్ల లెక్కింపును సజావుగా , సురక్షితంగా

నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఓట్ల లెక్కింపు సమీపిస్తున్న తరుణంలో ఈ ప్రక్రియ సమర్ధవంతంగా సాగుతుందని అధికారులు పేర్కొన్నారు. కౌంటింగ్ రోజు ఎలాంటి అవాంతరాలు లేకుండా ఉండేందుకు అవసరమైన మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేశారు. తగిన భద్రతా చర్యలు తీసుకున్నారు. ఆర్టికల్ 370 రద్దు తర్వాత జమ్మూ కాశ్మీర్ లో తొలిసారిగా జరిగిన ఈ ఎన్నికలు ప్రాముఖ్యత సంతరించుకున్నాయి. సెప్టెంబర్ 18, 25, అక్టోబర్ 1 తేదీల్లో మూడు దశల్లో ఓటింగ్ జరిగింది. 63.88 శాతం ప్రజలు ఓటు హక్కును వినియోగించుకున్నారు.

NSD

**Cerebral Palsy day:**

సెరిబ్రల్ పాల్సీ పై అవగాహన పెంచడానికి , విలీనతను ప్రోత్సహించడానికి ప్రపంచ సెరిబ్రల్ పాల్సీ డే ను ఈరోజు ప్రపంచవ్యాప్తంగా పాటిస్తున్నారు. ఈ రోజు మూస పద్ధతులను సవాలు చేయడం, సెరిబ్రల్ పాల్సీ ఉన్న వ్యక్తులను వారి గుర్తింపుతో , ప్రతిభతో గౌరవించే సమ్మిళిత సమాజాన్ని సృష్టించే దిశగా పని చేయడం లక్ష్యంగా ఈ రోజును జరుపుకుంటున్నారు. ఈ సంవత్సరం థీమ్ ప్రత్యేక సెరిబ్రల్ పాల్సీ. ఒక వ్యక్తి వైకల్యం వారి మొత్తం గుర్తింపును నిర్వచించదని ఈ థీమ్ నొక్కి చెబుతుంది. ఈ రోజును పురస్కరించుకుని , వివిధ జాతీయ సంస్థలు, వికలాంగుల సాధికారత విభాగం ఆధ్వర్యంలోని ప్రాంతీయ కేంద్రాలు సెరిబ్రల్ పాల్సీ గురించి అవగాహన పెంచడానికి , దాని ద్వారా ప్రభావితమైన వారికి సాధికారత కల్పించడానికి దేశవ్యాప్తంగా కార్యక్రమాలను నిర్వహిస్తున్నాయి.

NSD

**Israel - West Bank :**

లెబనాన్ రాజధాని బీరూట్ దక్షిణ శివారు ప్రాంతాలపై గత రాత్రి ఇజ్రాయెల్ యుద్ధ విమానాలు వరుస వైమానిక దాడులను ప్రారంభించాయి. ఈ దాడుల్లో అమ్రౌసీ , చౌయిఫాట్, హారెట్ హ్రీక్ , బుర్జ్ అల్-బరాజ్నే ప్రాంతాలను ఇజ్రాయిల్ బలగాలు లక్ష్యంగా చేసుకున్నాయి. అంతకుముందు ఇజ్రాయెల్ ప్రధాన మంత్రి బెంజమిన్ నెతన్యాహు ఒక వీడియో సందేశంలో మాట్లాడారు. ఇజ్రాయెల్ సైన్యం హిజ్బుల్లా క్షిపణి , రాకెట్ సామర్థ్యాలలో గణనీయమైన భాగాన్ని నాశనం చేసిందని చెప్పారు. ఇజ్రాయెల్ దళాలు సరిహద్దు సమీపంలో లెబనీస్ గ్రూపు సొరంగం వ్యవస్థను కూల్చివేస్తున్నాయని ఆయన చెప్పారు. రాజకీయ పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని , ఇజ్రాయిల్ కు ఆయుధ సరఫరా నిలిపివేయాలని పేర్కొన్న ఫ్రెంచ్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్‌ను కూడా నెతన్యాహు లక్ష్యంగా చేసుకున్నారు. దీనిపై ఫ్రెంచ్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్ కార్యాలయం స్పందించింది. దౌత్యపరమైన పరిష్కారాలకు ప్రయత్నించాలని పేర్కొంది.

NSD

**KOVIND- SIMULTANEOUS ELECTIONS**

వికసిత భారత్ వైపు తన స్థిరమైన పాదయాత్రలో ఏకకాల ఎన్నికలను అనుసరించడం వల్ల భారతదేశం ఎంతో ప్రయోజనం పొందుతుందని మాజీ రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్ అన్నారు. వన్ నేషన్-వన్ ఎలక్షన్ పై ఉన్నత స్థాయి కమిటీకి నేతృత్వం వహించిన ఆయన. . న్యూఢిల్లీలో మీడియాతో మాట్లాడారు. ఏకకాల ఎన్నికల ఫలితంగా మెరుగైన పాలన, విధాన స్థిరత్వం, సామాజిక ఐక్యత, ఆర్థిక వృద్ధి, ప్రపంచ పోటీతత్వం వంటి దీర్ఘకాలిక ప్రయోజనా లు

ఉంటాయని కోవింద్ అభిప్రాయపడ్డారు. మరింత సమగ్రమైన, సంపన్నమైన భవిష్యత్తు కోసం ఇది పునాది సంస్కరణగా మారే అవకాశం ఉందని ఆయన అన్నారు.

NSD

**Chatteesgarh- Water Conference :**

ఛత్తీస్‌గఢ్‌లోని ధామ్‌తరి జిల్లాలో జల్ జాగర్ మహోత్సవం జరుగుతోంది. ఈ రెండు రోజుల కార్యక్రమం గాంగ్రెల్ డ్యామ్ సమీపంలోని రవిశంకర్ శుక్లా రిజర్వాయర్ కాంప్లెక్స్‌లో నిన్న ప్రారంభమైంది. యునిసెఫ్ ప్రతినిధులతోపాటు భారత్ , జపాన్, శ్రీలంక దేశాలకు చెందిన అనేక మంది పర్యావరణవేత్తలు ఈ ఉత్సవాల్లో భాగంగా అంతర్జాతీయ సదస్సులో పాల్గొంటున్నారు. ఛత్తీస్‌గఢ్‌లోని ధామ్‌తరి జిల్లాలో కొనసాగుతున్న జల్ జాగర్ మహోత్సవ్‌లో భాగంగా అంతర్జాతీయ జల సదస్సును నిర్వహిస్తున్నారు. ఈ సదస్సులో దేశ, విదేశాలకు చెందిన విధాన నిర్ణేతలు , పర్యావరణవేత్తలు, నిపుణులు, జాతీయ, అంతర్జాతీయ సంస్థల ప్రతినిధులు నీటి నిల్వ , నీటి సంరక్షణపై చర్చిస్తున్నారు. ఈ నిపుణులు తమ తమ రంగాల్లోని విజయగాథలను పంచుకుంటున్నారు. ఈ సదస్సులో నీటి సంరక్షణకు చేపట్టవలసిన సమర్థవంతమైన చర్యలపై లోతుగా చర్చించారు జల్ జాగర్ మహోత్సవంలో భాగంగా వివిధ జలక్రీడల పోటీలు కూడా నిర్వహిస్తున్నారు.

NSD

**NIA Raids :**

జైషే మహ్మద్ సంస్థకు సంబంధించిన ఉగ్రవాదులకు నిధులు సమకూర్చారన్న ఆరోపణలపై జరుగుతున్న దర్యాప్తులో భాగంగా జాతీయ దర్యాప్తు సంస్థ -- ఎన్ ఐ ఏ - పలు దాడులు

చేసి, వివిధ ప్రాంతాల్లో సోదాలు నిర్వహించింది. జమ్మూ కాశ్మీర్ , మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్, అస్సాం, ఢిల్లీతో సహా ఐదు రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలలో నిన్న 26 ప్రాంతాల్లో దాడులు నిర్వహించారు. NIA ఉత్తరప్రదేశ్ లోని మీరట్, సహరాన్‌పూర్‌లోని వివిధ ప్రాంతాల్లో సోదాలు నిర్వహించింది. అస్సాంలోనీ గోల్పరా ; మహారాష్ట్రలోని ఔరంగాబాద్ తదితర ప్రాంతాల్లో ఈ దాడులు జరిగాయి.

NSD

## INDIA-BANGLADESH T-20

మూడు మ్యాచ్‌ల టీ20 క్రికెట్ సిరీస్‌లో భాగంగా ఈరోజు గ్వాలియర్‌లో జరిగే తొలి మ్యాచులో భారత జట్టు బంగ్లాదేశ్‌తో పోటీపడుతుంది. రాత్రి 7 గంటలకు మ్యాచ్ ప్రారంభం అవుతుంది. కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ , హార్దిక్ పాండ్యా భారత జట్టులో ఉన్నారు. శుభమన్ గిల్ , రిషబ్ పంత్, యశస్వి జైస్వాల్, మహ్మద్ సిరాజ్, అక్షర్ పటేల్‌లకు విశ్రాంతి లభించింది. రవి బిష్ణోయ్ స్థానంలో వరుణ్ చక్రవర్తి , వాషింగ్టన్ సుందర్ లలో ఒకరిని తీసుకునే అవకాశం ఉంది. మొదట బంగ్లాదేశ్‌తో జరిగిన రెండు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌లో , భారత్ తన సొంతగడ్డపై వరుసగా 18వ సిరీస్ విజయాన్ని సాధించింది.

NSD

**WB- Doctors Hunger strike :**

పశ్చిమ బెంగాల్‌లోని ఆర్‌జి కర్ వైద్య కళాశాల అత్యాచారం , హత్య ఘటనలో బాధితురాలికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ కోల్‌కతాలో ఆరుగురు జూనియర్ డాక్టర్లు నిరవధిక నిరాహార దీక్ష ప్రారంభించారు. రోగులకు వైద్యసేవలు , ఆమరణ నిరాహార దీక్షలు

సమాంతరంగా తమ నిరసనలు కొనసాగిస్తామని జూనియర్ డాక్టర్లు ప్రకటించారు. ప్రభుత్వం ముందు ఉంచిన 10 అంశాల డిమాండ్‌పై ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో వైద్యులు నిరాహారదీక్ష ప్రారంభించారు.

NSD

MUMBAI-FIRE:

ముంబయిలోని చంబూరు ప్రాంతంలో ఈ ఉదయం జరిగిన అగ్ని ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన ఏడుగురు మరణించారు. ఎలక్ట్రిక్ వైరింగ్ లోపాల వల్ల ఈ అగ్ని ప్రమాదం సంభవించిందని భావిస్తున్నారు. రెండంతస్తుల భవనంలోని కింది అంతస్తులో ఉన్న ఒక దుకాణంలో ఈ ప్రమాదం జరిగింది. బాధితులను వెంటనే ఆస్పత్రికి తరలించగా.. మృతి చెందినట్లుగా వైద్యులు ప్రకటించారు.

NSD

**IMD - RAIN**

రాయలసీమ, కోస్తా ఆంధ్రప్రదేశ్ తో సహా దేశంలోని వివిధ ప్రాంతాల్లో వచ్చే 2-3 రోజుల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది. అరుణాచల్ ప్రదేశ్ , అస్సాం, మేఘాలయ, తమిళనాడు, పుదుచ్చేరి, కారైకాల్, కేరళ, మాహే, రాయలసీమ , కోస్తా ఆంధ్రప్రదేశ్, దక్షిణ కర్ణాటకలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఆ శాఖ పేర్కొంది.

NSD

**SHUKLA : ANJALI MP-I 06.10.2024**

**J&K - COUNTING**

In Jammu and Kashmir, in preparation for the counting of votes, a robust three-tier security system has been implemented at all counting centers across the Union Territory. All necessary arrangements have been finalized to ensure the smooth and secure conduct of the vote counting, scheduled for October 8. A report:

**V/C - GULSHAN RAINA**

***As the eagerly awaited vote counting approaches, authorities are ensuring that the process will proceed efficiently and securely. To ensure a hassle-free experience on counting day, essential infrastructure and safety measures have been put in place. Basic facilities like washrooms and drinking water will be available for everyone involved. Besides, precautions for implementing fire safety measures and stationing medical staff on standby for any emergencies have also been taken. Counting halls have been set up to accommodate the process for each constituency, and the election department has ensured there are enough tables to conduct round-wise counting of the Electronic Voting Machines (EVMs). The randomization of counting staff is nearly complete, a key step in ensuring impartiality during the vote count and the counting teams are well-equipped and ready for the task at hand. This election was significant for Jammu and Kashmir, as it was the first since the abrogation of Article 370 and the first Assembly election after more than a decade. Voting was held in three phases on September 18, 25, and October 1 and the overall voter turnout across all three phases was recorded at 63.88%, with male voter turnout at 64.68% and female turnout at 63.04%. The Jammu and Kashmir Assembly election, the first since the region's reorganization, has garnered significant attention nationwide. The counting of votes, set to take place under the strict supervision of the Election Commission, is being closely monitored as the Union Territory awaits the results from its constituencies. As first assembly polls in a decade all eyes now turn to the counting scheduled for October 8. The election held for the first time after the abrogation of Article 370 in August 2019, witnessed a high voter turnout and significant campaigning from major political parties, and has sparked a flurry of claims and counterclaims regarding potential victories. In the 90 seats J&K Assembly, to secure a simple majority, a party or a coalition required 46 MLAs. Independent candidates and smaller parties may play a decisive role in government formation as the mandate is expected to be highly fractured.This is N. Gulshan Raina For Akashvani News From Jammu***

**N. GULSHAN RAINA /JAMMU/MAIL/08030HRS**

**SHUKLA MP-II 06.10.2024**

**ISRAEL - WEST BANK**

Israeli warplanes launched a series of air strike on Lebanese capital Beirut's southern suburbs last night. The targeted areas included Amrousieh, Choueifat, Haret Hreik, and Burj al-Barajneh. Earlier, Israeli Prime Minister Benjamin Netanyahu said that Israeli army has destroyed a significant portion of Hezbollah's missile and rocket capabilities. In a recorded video address Netanyahu also said that the Israeli forces are dismantling the Lebanese group's tunnel system near the border.

Netanyahu also took aim at French President Emmanuel Macron, who emphasised to prioritize a political solution and called for halting the supply of weapons to Israel.

In response, French President Emmanuel Macron's office said, we must return to diplomatic solutions. France is Israel's steadfast friend, Netanyahu's words are excessive and unrelated to the friendship between France and Israel.

Since September 23, Israeli military has intensified its airstrikes against Hezbollah across Lebanon. The airstrikes have also targeted and killed key Hezbollah leaders, including the group's secretary-general, Hassan Nasrallah. In addition, Israel has launched what it describes as a "limited" ground operation in Lebanon.

**MAYUR/IANS/0556**

**SHUKLA : ANJALI MP-I 06.10.2024**

**NIA RAIDS**

The National Investigation Agency (NIA) has carried out searches at multiple raids in connection with an ongoing investigation into a terror financing case involving Jaish-e-Mohammad (JeM). The raids were conducted across five states and Union Territories, including Jammu and Kashmir, Maharashtra, Uttar Pradesh, Assam, and Delhi, covering 26 locations yesterday. The NIA searched premises in Meerut and Saharanpur in UP; Goalpara in Assam; Aurangabad, Jalna, and Malegaon in Maharashtra; Baramulla, Pulwama, and Ramban in Jammu and Kashmir and Delhi.

During the searches, NIA teams seized several incriminating documents, electronic devices, pamphlets, and magazines. These are being examined for further leads and evidence against the suspects whose premises were searched yesterday. The suspects were engaged in radicalising individuals and disseminating terrorist related propaganda. They also radicalised and recruited youth into the Jamaat outfit, inspired by JeM. The suspects also motivated youth to commit terror attacks across India, as revealed by NIA investigations.

**Various Sources**/0700

**SHUKLA MP-I 06.10.2024**

**CEBERAL PALSY DAY**

World Cerebral Palsy Day is being observed globally to raise awareness about the condition and promote inclusivity. This day aims to challenge stereotypes and work towards creating an inclusive society where individuals with cerebral palsy are respected for their identities and talents. The theme for this year is Uniquely CP, which emphasizes that a person's disability does not define their entire identity.

To mark this day, various national institutes and regional centers under the Department of Empowerment of Persons with Disabilities (DEPwD) will host programs across the nation to raise awareness about cerebral palsy and empower those affected by it. These programmes will not only highlight the struggles of individuals living with cerebral palsy, but also celebrate their abilities, talents, and the uniqueness that transcends the challenges they face. Through the Uniquely CP theme, the day will convey a powerful message to society that individuals with cerebral palsy can achieve their goals in life with their distinct capabilities and strengths.

**<><>PALLAVI/0642**

**SHUKLA : ANJALI MP-I 06.10.2024**

**CHHATTISGARH - WATER CONFERENCE**

In Chhattisgarh, Jal Jagar Mahotsav is going on in Dhamtari district. This two-day event has started from yesterday in Ravi Shankar Shukla Reservoir Complex near Gangrel Dam. Apart from UNICEF, Japan, Sri Lanka, many environmentalists of the country are participating in the International conference. More from our correspondent:

**V/C - VIKALP SHUKLA**

***International Water Conference is being organized under the ongoing Jal Jagar Mahotsav in Dhamtari district of Chhattisgarh. During the conference, policy makers, environmentalists, experts and representatives of national and international organizations from the country and abroad are interacting on water storage and water conservation. These experts shared the success stories in their respective fields. Effective measures for water conservation were discussed in depth during the conference.Various water sports competitions are also being organized under this Jal Jagar Mahotsav.Vikalp Shukla, Akashvani News, Raipur***

**<<>>VIKALP SHUKLA/RAIPUR/MAIL/0623**

**SHUKLA MP-I 06.10.2024**

**WB-DOCTOR HUNGER STRIKE**

In West Bengal, six junior doctors have started indefinite hunger strike in Kolkata demanding justice for RG Kar Medical College rape and murder victim. Junior doctors have announced that they will continue with their protests by continuing with the medical services for the patients and fast-unto-death agitation in a parallel manner. The doctors have started the hunger strike after government failed to take any action on their 10 points demand put before the government.

The modus operandi of the parallel protest, explained a junior doctors front, will be that the six junior doctors will start the fast-unto-death agitation, while the others will be dedicated to medical services at the different medical colleges and hospitals in the state. For the sake of transparency of their hunger strike, CCTV cameras will be installed at the hunger-strike venue.

In an another development, Baruipur Court has extended the police custody of Mustakin Sardar for seven days in the alleged rape and murder case of a class IV student at Jaynagar in the South 24 Parganas district of West Bengal. The child was found dead in a marshy land on the early hours of 5th October.

**CB/KALYAN LAHA/KOLKATA/MAIL/0740**

**INDIA-BANGLADESH T-20**

In cricket, India will take on Bangladesh in the first T20 International of the three-match series in Gwalior today. The match will start at 7 PM. Skipper Suryakumar Yadav and Hardik Pandya are the two big names in the squad. Meanwhile, Shubman Gill, Rishabh Pant, Yashasvi Jaiswal, Mohammed Siraj and Axar Patel have been rested.

In the spin bowling department, Ravi Bishnoi is either being assisted with Varun Chakaravarthy or Washington Sundar, who might get an upper hand due his bowling prowess in powerplay. Having more than one quality spinner in the team is a happy headache to have, skipper Surya told mediapersons ahead of 1st T20. On the question of pace bowler Mayank Yadav, the skipper said that he is fully fit and ready to go.

Earlier in a two-match Test series against Bangladesh, India achieved a convincing whitewash, securing their 18th consecutive home series victory.

**REV. MALDIVES PRESIDENT**

President of Maldives Dr Mohamed Muizzu will arrive in New Delhi today on a five day state visit to India. During the visit, Maldives President will meet President Droupadi Murmu. He will also hold discussions with Prime Minister Narendra Modi on bilateral, regional, and international issues of mutual interest. **During his stay, Dr Muizzu will also visit Bengaluru and Mumbai where he will attend business engagements.**

Maldives is India's key maritime neighbor in the Indian Ocean Region and holds a special place in Prime Minister's vision of SAGAR (Security and Growth for All in the Region) and India’s Neighbourhood First Policy. The visit of President Muizzu to India after the recent visit of the External Affairs Minister to Maldives is testimony to the importance that India attaches to its relations with the Maldives. The visit  expected to lend further momentum to cooperation and robust people to people ties between the two countries.

Earlier he had visited India in June this year to attend the swearing-in ceremony of the Prime Minister Narendra Modi and council of ministers.

**CB/SAKLEN/ANAND/0500**

**IMD - RAIN**

India Meteorological Department (IMD) has forecast light to moderate rainfall over Northeast and South Peninsular India today. The weather department predicted that there are no significant chances of rain in the Northwest, West, and Central regions in the coming days. IMD said Arunachal Pradesh, Assam, Meghalaya, Tamil Nadu, Puducherry, Karaikal, Kerala, Mahe, Rayalaseema, and Coastal and South Interior Karnataka are very likely to witness isolated heavy rainfall in the next 2-3 days. The weather agency estimated that isolated places over West Bengal, Sikkim, Bihar, Jharkhand, Konkan, Goa, Marathwada, Tamil Nadu, and Puducherry are expected to witness thunderstorms with lightning today.